క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

అచ్చంపేట రూరల్: కల్వకుర్తి నుంచి సరఫరా అయ్యే 132 కేవీలో మరమ్మతుల కారణంగా బుధవారం అచ్చంపేట డివిజన్ పరిధిలో పలు మండలాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్‌శాఖ ఏఈ ఆంజనేయులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు అచ్చంపేట, అమ్రాబాద్, పదర, బల్మూర్, ఉప్పునుంతల, లింగాల మండలాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు.

నేడు వాహనాల వేలం

కల్వకుర్తిరూరల్: పట్టణంలోని ఎక్సైజ్ పరిధిలో పట్టుబడ్డ వాహనాలను ఎక్సైజ్ కార్యాలయ ఆవరణలో బుధవారం వేలం వేస్తున్నట్లు ఎక్సైజ్ సీఐ శంకర్ తెలిపారు. జిల్లా సూపరింటెండెంట్ ఆధ్వర్యంలో వేలం పాట నిర్వహిస్తామని పేర్కొన్నారు. 13 ద్విచక్రవాహనాలు, రెండు కార్లు, రెండ డీసీఎంలు, రెండు స్విఫ్ట్ డిజైర్ కార్లు ఉన్నాయని ఆయన తెలిపారు. వేలంలో పాల్గొనేవారం రూ.10 డిపాజిట్ చెల్లించాలని కోరారు.

పోచమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన..

చారకొండ: మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన పోచమ్మ దేవాలయంలో బుధవారం అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం నిర్వహిస్తునట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఇందులో భాగంగా మంగళవారం దేవాలయ ఆవరణంలో హోమంతో పాటు ప్రతిష్ఠించే విగ్రహాలకు జలాదివాసం, రాత్రి ధాన్యాదివాసం, శయనాదివాసం, ఫల కార్యక్రమం నిర్వహించి పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యల హాజరుకావాలని కోరారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, మహిళలు ఉన్నారు.

గ్లాసుల అందజేత

తాడూరు: మండలంలోని జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకొని శిర్సవాడ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మంగళవారం క్లాస్ మెట్ క్లబ్ ఆధ్వర్యంలో గ్లాసులను అందజేశారు. లగిశెట్టి దివ్యప్రశాంత్ ఆర్థిక సహకారంతో గ్రాసులు పంపిణీ చేసినట్లు క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు రాఘవేందర్ తెలిపారు. విద్యార్థులు ధ్యాన్‌చంద్ స్ఫూర్తితో తరగతి గదితోపాటు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సైదులు, కార్తీక్, శిల్ప, ముంతాజ్‌బేగం తదితరులు పాల్గొన్నారు.

పశు సంపదను కాపాడుకుందాం

పెంట్లవెల్లి: పశు సంపదను కాపాడుకుందామని వైద్యుడు యాదగిరి అన్నాడు. మంగళవారం మండల కేంద్రంలో ఓ రైతుకు సంబంధించిన లేగదూడకు లంపీస్కిన్ వ్యాధి లక్షణాలు కనిపించడంతో స్థానిక పశువైద్యశాలకు తీసుకెళ్లాడు. లంపీస్కిన్ వ్యాధి సోకిందని దీనికి సంబంధించిన టీకా వేశారు. పశువుల ఆరోగ్యంపై రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యుడు కోరారు. కార్యక్రమంలో సిబ్బంది శివ, రైతులు పాల్గొన్నారు.

వీధి దీపాలు ఏర్పాటు చేయాలి

తాడూరు: మండలంలోని బలాన్‌పల్లిలో వీధిదీపాలు ఏర్పాటు చేయాలని పంచాయతీ కార్యదర్శి ముస్తాఫకు మంగళవారం గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. 20 రోజుల నుంచి వీధిదీపాలు వెలగడం లేదని దీంతో రాత్రివేళ ఇబ్బందులు పడుతున్నామని వివరించారు. కార్యక్రమంలో బసవయ్య, హుస్సేన్ తదితరులు ఉన్నారు.

ఒకేసారి రుణమాఫీ చేయాలని వినతి

తాడూరు: ప్రభుత్వం ఇచ్చిన హామీమేరకు ఒకేసారి రూ.లక్ష వరకు రుణమాఫీ చేయాలని డీహెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్ ప్రమీలకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు భరత్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్‌కు రైతులపై చిత్తశుద్ధి ఉంటే ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు రాముడు, వెంకటయ్య, లక్ష్మయ్య, బంగారయ్య, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

జాతీయ మహాసభలను విజయవంతం చేయాలి

కొల్లాపూర్: గిరిజన సంఘం జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎం ధర్మనాయక్ కోరారు. మంగళవారం పట్టణంలో మహాసభల పోస్టర్లను ఆ సంఘం నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 19, 20, 21 తేదీలలో మహారాష్ట్రలోని నమ్మక్కల్‌లో మహాసభలు నిర్వహిస్తునట్లు పేర్కొన్నారు. గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు అశోక్‌నాయక్, నాయకులు గోపినాయక్, శంకర్‌నాయక్, గోవింద్, గోపాల్, సిద్ధు, దశరథం నాయక్ తదిరులున్నారు.

వర్షాలు కురవాలని పూజలు

వెల్దండ: దక్షిణకాశీగా ప్రసిద్ధికెక్కిన గుండాల అంబా రామలింగేశ్వరస్వామి దేవాలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా కొనేరులోని నీటిని తీసుకొచ్చిన శివ లింగం మునిగే వరకు నీటిని పోశారు. అదేవిధంగా కుప్పగండ్ల వరదపాశం నిర్వహించారు.


నాగర్‌కర్నూల్‌లో బోనాలతో వస్తున్న మహిళలు


పెంట్లవెల్లి మండలంలోని మంచాలకట్టలో..

అమ్మా బైలెల్లినాదో..

తాడూరు: మండల కేంద్రంలోని పోచమ్మ ఆలయం ప్రత్యేకంగా అలంకరించి విద్యుత్ దీపాలంకరణ చేశారు. మహిళలు బోనాలను అలంకరించి పోచమ్మ ఆలయం చుట్టూ ప్రదక్షిణలు నిర్వహించి నైవేద్యాన్ని సమర్పించారు. సర్పంచ్ యాదమ్మ, శ్రీనివాసులు, ఎంపీటీసీ మల్లయ్య, రేణుక, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమేష్, సుజాత పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి: మండల కేంద్రంతో పాటు జొన్నలబొగుడ, సాతాపూర్ గ్రామాలలో పోచమ్మ దేవత బోనాల ఉత్సవాలను నిర్వహించారు. బోనాల ముందు పోతురాజుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. సర్పంచ్‌లు వెంకటేశ్వర్‌రెడ్డి, పద్మ, ఇందిరారవినాయక్, ఎంపీటీసీలు రేణుకా నాగరాజు పాల్గొన్నారు.

సుంకులమ్మకు బోనాలు

పెంట్లవెల్లి: మండలంలోని మంచాలకట్ట, జటప్రోల్ గ్రామాల్లో మంగళవారం సుంకులమ్మ బోనాల పండుగ నిర్వహించారు. బోనాలతో మహిళలు ఊరేగింపుగా ఆలయానికి చేరుకున్నారు. బొడ్డెమ్మలు కొడుతూ, పాటలు పాడుతూ ముందుకు సాగారు. అనంతరం అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

కందనూలు: జిల్లా కేంద్రంలో ఈదమ్మ, పోచమ్మ బోనాల పండుగ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుంచి ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి సతీమణి మర్రి జమున, మున్సిపల్ చైర్‌పర్సన్ కల్పన, ప్రజాప్రతినిధులతో కలిసి అమ్మవార్లకు బోనం సమర్పించారు. కొందరు మహిళలు పూనకం నిండారు. పోతురాజుల విన్యాసాలు, డీజే పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలతో పట్టణంలో ఆధ్యాత్మిక వాతావరణం కనిపించింది.

లింగాల: మండలంలోని కొత్తకుంటపల్లిలో సర్పంచ్ పర్వతాలు ఆధ్వర్యంలో పోశమ్మ దేవత బోనాల వేడుకలు నిర్వహించారు.

కల్వకుర్తిరూరల్: మండలంలోని తర్నికల్ గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న శ్రీరాంనగర్‌లో బోనాల పండుగను నిర్వహించారు. ఈ సందర్భంగా ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ రాఘవేందర్‌రెడ్డి అమ్మవారికి పూజలు నిర్వహించి గ్రామంలో వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు భూమి పూజ చేశారు. ఎంపీటీసీ పవన్ కుమార్‌రెడ్డి, బాల్‌సాయిలు పాల్గొన్నారు.


నాగర్‌కర్నూల్‌లో బోనం ఎత్తుకున్న మర్రి జమున, మున్సిపల్ చైర్‌పర్సన్ కల్పన


తర్నికల్‌లో..


కొత్తకుంటపల్లిలో ..


పూనకం ఊగుతున్న మహిళ

గ్రామాల అభివృద్ధి కోసమే పాదయాత్ర

తెలకపల్లి: గ్రామాలను అభివృద్ధే చేసేందుకు పాదయాత్ర చేపట్టినట్లు ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి అన్నారు. పదేళ్ల ప్రజాప్రస్థానంలో మర్రన్న పాదయాత్రలో భాగంగా మంగళవారం మండల పరిధిలోని పెద్దపల్లి నుంచి గౌతంపల్లి, గడ్డంపల్లి, అనంతసాగర్, బండపల్లి గ్రామాల్లో ఆయన 15 కిలోమీటర్లు పాదయాత్ర చేశారు. గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. మరో సారి ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపిస్తే మరింత సేవ చేసేందుకు మీ ముందుకు వస్తానన్నారు. ఆయన వెంట బైకానీ శ్రీనివాస్ యాదవ్, జక్క రఘునందన్‌రెడ్డి, ఎంపీపీ కొమ్ము మధు, గ్రంథాలయ చైర్మన్ హనుమంతురావు, పార్టీ అధ్యక్ష కార్యదర్శులు ఈదుల నరేందర్‌రెడ్డి, కోట్ల శ్రీనివాసులు, ఎంపీటీసీలు వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు భారీ ఎత్తున పాదయాత్రలో పాల్గొన్నారు.


గడ్డంపల్లిలో పాదయాత్ర చేస్తున్న ఎమ్మెల్యే మర్రి

బోనానికి రూ.300.. బతుకమ్మకు రూ.200

సాక్షి, నాగర్ కర్నూల్: నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి 'పదేళ్ల ప్రస్థానంలో మర్రన్న' పేరుతో నియోజకవర్గంలో పాదయాత్ర చేపట్టారు. ఈనెల 26న తెలకపల్లి మండలం గౌరారం నుంచి పాదయాత్ర ప్రారంభమైంది. అయితే మండలంలోని ఓ గ్రామంలో మర్రి రాక సందర్భంగా డప్పు చాటింపు వేసిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. అందులో ఎమ్మెల్యే కార్యక్రమానికి బోనాలతో హాజరయ్యే మహిళలకు రూ.300, బతుకమ్మలతో హాజరైతే రూ.200 ఇస్తారని..ఎవరైనా ఔత్సాహికులు డాన్స్ చేస్తే వారికి బీరు బాటిల్ ఇస్తామని ప్రకటించడం గమనార్హం.

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడి


అచ్చంపేటలో ఎమ్మెల్యే బాలరాజుకు వినతిపత్రం అందజేస్తున్న ఆశా వర్కర్లు


కొల్లాపూర్‌లో..

కొల్లాపూర్: సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ఆశావర్కర్లు ముట్టడించారు. అంబేడ్కర్ చౌరస్తా నుంచి ఆశావర్కర్లు ర్యాలీగా వెళ్లారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఈశ్వర్ మాట్లాడారు. ఆశావర్కర్లు నెలకు రూ.18 వేల వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎమ్మెల్యే పీఏ గిరికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో శ్రీదేవీ, శివలీల, గౌరమ్మ, అన్నపూర్ణ, భాగ్యలక్ష్మి, నిర్మల, మమత, వెంకటమ్మ, రాణి తదితరులు పాల్గొన్నారు.

అచ్చంపేట రూరల్: ఆశా వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని సీఐటీయూ జిల్లా నాయకుడు మల్లేష్ డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ఆశావర్కర్లు ముట్టడించారు. అనంతరం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజుకు వినతిపత్రం అందజేశారు. నాయకులు శంకర్‌నాయక్, నిర్మలమ్మ, రజిత, రోజా, ప్రమోదమ్మ, లక్ష్మి, విజయ, పాల్గొన్నారు.

కల్వకుర్తిరూరల్: పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ఆశవర్కర్లు ముట్టడించి ధర్నా నిర్వహించారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు మాట్లాడుతూ ఆశవర్కర్లు కనీసవేతనం ఇవ్వాలన్నారు. మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం, వైస్ ఎంపీపీ గోవర్ధన్‌కు వినతిపత్రం అందజేశారు.

క్రీడల్లో గెలుపోటములు సహజం


కల్వకుర్తిలో మాట్లాడుతున్న ఎంపీపీ మనోహర



లింగాల గురుకులంలో..

కల్వకుర్తిరూరల్: క్రీడల్లో గెలుపోటములు సహజమని ఎంపీపీ మనోహర అన్నాను. మంగళవారం మండలంలోని మార్చాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్‌జీఎఫ్ డివిజన్ స్థాయి పోటీలను ఆమె ప్రారంభించారు. వైస్ ఎంపీపీ గోవర్దన్, ఎంపీడీఓ ఆంజనేయులు, ఎంఈఓ బాసునాయక్, నోడల్ అధికారి వెంకటరమణ, హెచ్‌ఎం రాజేంద్రప్రసాద్, వెంకటయ్య పాల్గొన్నారు.

అచ్చంపేట రూరల్: జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా మంగళవారం క్లాస్‌మేట్ క్లబ్ ఆధ్వర్యంలో దాతల సాయంతో పట్టణంలోని ఏయూపీఎస్ విద్యార్థులకు క్రీడా సామగ్రిని ఎంఈఓ రామారావు అందజేశారు. హెచ్‌ఎం రాంచంద్రయ్య, దాతలు రాఘవేందర్, దివ్య, ప్రశాంత్ పాల్గొన్నారు.

కల్వకుర్తిరూరల్: మండలంలోని మార్చాలలో నిర్వహించిన క్రీడా పోటీల విజేతలకు క్లాస్‌మెట్ క్లబ్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు రాఘవేందర్ బహుమతులు అందజేశారు.

కొల్లాపూర్: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో క్రీడా దినోత్సవం సందర్భంగా హాకీ క్రీడాకారుడు ధ్యాన్‌చంద్ చిత్రపటానికి కళాశాల ప్రిన్సిపాల్ రామరాజుయాదవ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. పీడీ రమేష్‌కుమార్, అధ్యాపకులు ఉన్నారు.

అమ్రాబాద్: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హాకీ క్రీడాకారుడు ధ్యాన్‌చంద్ చిత్రపటానికి తహసీల్దార్ శ్రీకాంత్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రిన్సిపాల్ సుధారాణి, అధ్యాపకులు ఉన్నారు.

చారకొండ: మండల కేంద్రంలో న్యూహారిజన్ విద్యాలయంలో వాసవీ క్లబ్, వనితా క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు కబడ్డీ క్రీడా పోటీలు నిర్వహించారు. కరుణాకర్, వనితా క్లబ్ అధ్యక్షురాలు పావని, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

లింగాల: మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలుర గురుకుల పాఠశాల, కళాశాల ఆవరణలో మంగళవారం నేషనల్ స్పోర్ట్స్ డే ఆంగ్ల అక్షరాలలో విద్యార్థులు కూర్చున్నారు. అదేవిధంగా ఫుట్‌బాల్ కోర్టు ఆకారంగా కూర్చోన్న విధానం అందరిని ఆకట్టుకుంది. ప్రిన్స్‌పాల్ వినోద్‌ఖన్నా, పీడీ వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తండ్రి, కొడుకుపై కేసు నమోదు

బల్మూర్: మండల కేంద్రానికి చెందిన కానుగుల రేణయ్య అతని కుమారుడిపై మంగళవారం కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శేఖర్‌రెడ్డి తెలిపారు. ఎస్ఐ వివరాల ప్రకారం గ్రామానికి చెందిన బాలకిష్టయ్య, లింగయ్య, రేణయ్యలు సోదరులు. వీరి మధ్య కొంత కాలంగా బోరు విషయంలో తగాదాలు ఏర్పడ్డాయి. ఈ విషయంలో వ్యవసాయ పొలం వద్ద ఇరువురి మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. రేణయ్య అతని కుమారుడు కలిసి బాలకిష్టయ్య, లింగయ్యలపై దాడి చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

అర్చకుల గౌరవ వేతనం పెంపుపై హర్షం

ఉప్పునుంతల: దూప దీప నైవేద్యం పథకం కింద దేవాలయాల్లో పనిచేస్తున్న అర్చకుల గౌరవవేతనం రూ.6 వేల నుంచి రూ.10 వేలకు పెంచుతూ ప్రభుత్వం జీవో విడుదల చేసింది. ఈ సందర్భంగా అర్చక సంఘం మండల ఇన్‌చార్జ్ గుడిమించి శ్రీనివాసశర్మ, అర్చకులు అశోకాచార్యులు, నాగరాజుశర్మ, మాధవ్‌స్వామి, శ్రీధర్ శర్మ, బాల్యానాయక్ తదితరులు మంగళవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తంచేశారు. సీఎం కేసీఆర్, దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, కమిషనర్ అనిల్‌కుమార్, ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజుకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

అచ్చంపేట రూరల్: ధూపదీప నైవేద్య పథకం కింద వివిధ దేవాలయాల్లో పని చేస్తున్న అర్చకులకు ప్రభుత్వం గౌరవ వేతనం పెంచడంపై అర్చకులు శ్రీనివాసశర్మ, విజయ్‌కుమార్, మంగళవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.

ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్‌కు సన్మానం

కల్వకుర్తి రూరల్: రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియామకమైన భారత రాష్ట్ర కమిటీ నాయకుడు గోలి శ్రీనివాస్‌రెడ్డిని, మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం ఆధ్వర్యంలో నాయకులు పూలమాలలు, శాలువాలతో మంగళవారం చైర్మన్ ఇంట్లో సన్మానించారు. జనార్దన్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, శాహెద్, మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వెల్దండ: మండలంలోని నారాయణపూర్ గ్రామానికి చెందిన గోలి శ్రీనివాస్‌రెడి మంగళవారం హైదరాబాదులో ఆయన నివాసంలో మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు సన్మానించారు.

ఎమ్మెల్యే వ్యాఖ్యలపై నిరసన



నాగర్‌కర్నూల్‌రూరల్: తుపాకులతో కాల్చివేస్తానన్న ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి వ్యాఖ్యలపై మంగళవారం బీఎస్పీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ అసెంబ్లీ ఇన్‌చార్జ్ కొత్తపల్లి కుమార్ మాట్లాడుతూ ఎమ్మెల్యే సహనం కోల్పోయి మాట్లాడటం సిగ్గుచేటన్నారు. పృథ్వీరాజు, రామచందర్, మోహన్‌రెడ్డి, మహేష్‌యాదవ్, కల్యాణ్, పరశురాం, శివ, శంకర్, వెంకటేష్, పాల్గొన్నారు.

కందనూలు: ఎమ్మెల్యే మర్రి జనార్దన్ వ్యాఖ్యలను జన సమితి పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు నాగర్ కర్నూల్ ఇన్‌చార్జ్ ముసలి శ్యాంప్రసాద్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో ఖండించారు.

బిజినేపల్లి: కాంగ్రెస్ కార్యకర్తలను ఉద్దేశించి ఎమ్మెల్యే మర్రి జనార్దన్ చేసిన వ్యాఖ్యలను ఆ పార్టీ మండల అధ్యక్షుడు కూచుకుళ్ల సుహాసన్‌రెడ్డి ఖండించారు. మంగళవారం కాంగ్రెస్ కార్యకర్త నెల్లికంటి గోపాల్‌రెడ్డి ఇంటి వద్ద విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అదేవిధంగా మండల కేంద్రంలో అంబేడ్కర్ చౌరస్తా వద్ద ఎమ్మెల్యే మర్రి దిష్టిబొమ్మను దహనం చేశారు. అంతకుముందు పోలీసులకు, కాంగ్రెస్ కార్యకర్తలకు వాగ్వాదం చోటుచేసుకుంది. అనంతరం కాంగ్రెస్ కార్యకర్తలు ర్యాలీగా పోలీస్ స్టేషన్ వద్దకు చేరుకుని ఫిర్యాదు చేశారు. గంగనమోని తిరుపతయ్య, వెంకటస్వామి, అమృతరెడ్డి, కే.తిరుపతయ్య, మహేందర్, కత్తె ఈశ్వర్, శ్రీనువాసులు, శ్రీనివాస్‌గౌడు, శ్రీరాములు, కృష్ణారెడ్డి, భగవంత్‌గౌడు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. పాల్గొన్నారు.

అండగా ఉంటాం

తెలకపల్లి: మండలంలోని బొప్పల్లి గ్రామస్తులకు అండగా ఉంటామని నాగం శశిధర్‌రెడ్డి, కూచుకుళ్ల రాజేశ్‌రెడ్డి అన్నారు. మంగళవారం బొప్పల్లి గ్రామాన్ని వారు సందర్శించారు. మీకు అండగా మేము ఉంటామని గ్రామస్తులకు భరోసా కల్పించారు. ఎమ్మెల్యేపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి అర్థం రవి, బాలగౌడ్, పాండు, సంతోష్‌రావు తదితరులు పాల్గొన్నారు.

బూత్‌లెవెల్ ఏజెంట్లకు అవగాహన

కొల్లాపూర్: పట్టణంలోని మహెబూబ్ ఫంక్షన్‌హాల్‌లో విజయ సంకల్ప శిబిరం పేరుతో నియోజకవర్గంలోని బూత్ లెవెల్ ఏజెంట్లకు, బీఎల్ఏలకు ఓటుహక్కుపై అవగాహన కల్పించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు వంశీకృష్ణ, మాజీమంత్రి జూపల్లి కృష్ణారావు హాజరయ్యారు. కార్యక్రమంలో నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో ఆవు మృతి

నాగర్‌కర్నూల్ క్రైం: విద్యుదాఘాతంతో ఆవు మృతి చెందిన ఘటన మండలంలోని గుడిపల్లిలో మంగళవారం చోటుచేసుకుంది. రైతు దామోదర్‌రెడ్డికి చెందిన ఆవు వ్యవసాయ పొలంలో మేతమేసి ఇంటికి వస్తుండగా మరో వ్యక్తి పొలంలో కంచెకు విద్యుత్‌ను ఏర్పాటు చేయడంతో ఆవు ప్రమాదవశాత్తు తగిలి విద్యుదాఘాతంతో మృతిచెందింది.

ఎలుగుబంటి దాడిలో కాపరికి తీవ్రగాయాలు

అమ్రాబాద్: ఎలుగుబంటి దాడిలో పశువుల కాపరి తీవ్రంగా గాయపడిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం మండలంలోని లక్ష్మాపూర్(బీకే) తండాకు చెందిన రూడావత్ బిచ్యానాయక్ కొన్ని నెలలుగా ఎర్రమడుగు అటవీ ప్రాంతంలో పశువులను మేపుతూ అక్కడే ఉంటున్నాడు. ఎప్పటిమాదిరి పశువులను తీసుకెళ్తుండగా ఎలుగుబంటి అకస్మాత్తుగా అతడిపై దాడి చేసింది. తోటి కాపరులు కేకలు వేయడంతో ఎలుగుబంటి పారి పోయింది. ఘటనలో బిచ్యానాయక్ తీవ్రంగా గాయపడ్డాడు. బాధితుడిని అమ్రాబాద్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

తెలకపల్లి: మండల కేంద్రంలోని సిద్దార్థ మాడల్ పాఠశాలలో మంగళవారం తెలుగుభాషా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. గిడుగు రామ్మూర్తి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సువర్ణ, ఉపాధ్యాయులు రామస్వామి, రమేష్‌గౌడ్, రేణుక, అనిత, సునిత, బాలమణి, విద్యార్థులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన



తెలకపల్లి: ప్రతి ఒక్కరికి చట్టాలపై అవగాహన ఉండాలని నాగర్‌కర్నూల్ సివిల్ జడ్జి సబిత అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థులకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చట్టం ప్రతి ఒక్కరి హక్కు అని మానవ మనుగడలో ప్రతి నిత్యం చట్టాలతో ముడిపడి ఉందని అన్నారు. అనంతరం ఫోక్సో, సమాచార హక్కు చట్టం, పలు చట్టాలపై అవగాహన కల్పించారు. జడ్జీలు ప్రవీణ్‌కుమార్, మౌనిక, పీవీ భవానీ, మధుసూధన్‌రావు, శ్యాంప్రసాద్, రామచంద్రయ్య, శ్రీరాం, సత్యనారాయణ, ఆ పాఠశాల ప్రిన్సిపల్ సాయిలత, కేశవరెడ్డి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దెదించుదాం

అచ్చంపేట రూరల్: సీఎం కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దెదించుదామని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దేవని సతీష్‌మాదిగ అన్నారు. మంగళవారం పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తాలో పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. అర్హులైన దళితులందరికీ ఒకేసారి దళిత బంధు పథకం ఇవ్వాలని, భూమి లేని దళితులకు మూడెకరాల భూమిని ఇవ్వాలని డిమాండ్ చేశారు. సీఎం కేసీఆర్ దళితులను మోసం చేస్తూనే ఉన్నారని ఆరోపించారు. అనంతరం పట్టణంలోని దళిత వాడలలో కలియ తిరిగారు. కార్యక్రమంలో నాయకులు రంగినేని రవీందర్, చందులాల్, మల్లేష్, పత్య, అంజి, శివ, ప్రభాకర్, అనీల్ పాల్గొన్నారు.

రెండో ఏఎన్ఎంల సమ్మెకు ఆశావర్కర్ల మద్దతు



నాగర్‌కర్నూల్‌రూరల్: జిల్లా కేంద్రంలోని పాత కలెక్టర్ కార్యాలయం ఎదుట రెండో ఏఎన్ఎంలు నిర్వహిస్తున్న సమ్మెకు మంగళవారం ఆశావర్కర్లు, సీఐటీయూ నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు మాట్లాడుతూ రెండో ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఏఎన్ఎంల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరుతూ ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మారేడు శివశంకర్ కాంగ్రెస్ పార్టీ డీసీసీ అధ్యక్షుడు వంశీకృష్ణకు వినతిపత్రం అందజేశారు. మెడికల్ అండ్ హెల్త్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పసియోద్దీన్, ఆశవర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి చెన్నమ్మ, నాయకులు జైలక్ష్మీ, పార్వతి, హేమ, సువర్ణ, చంద్రకళ, నాగంశశిధర్‌రెడ్డి, కూచుకుళ్ల రాజేష్‌రెడ్డి, అర్థంరవి, చిన్నపాగ శ్రీనివాసులు, రెండవ ఏఎన్ఎంలు పర్వీన్, హిమబిందు, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు గుణపాఠం చెబుదాం



తాడూరు: వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు గుణపాఠం చెబుదామని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నాగర్ కర్నూల్ అసెంబ్లీ ఇన్‌చార్జ్ దిలీపాచారి అన్నారు. మంగళవారం మండలంలోని అంతారం, నాగుదేవుపల్లి గ్రామాల్లో పల్లెపల్లెకు బీజేపీ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం మండల కేంద్రంలో బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. డబుల్ బెడ్రూం ఇళ్లు, నిరుద్యోగ భృతి, రుణమాఫీ, కేజీ టూ, పీజీ విద్య వంటి సంక్షేమ పథకాలను ప్రభుత్వం విస్మరించిందన్నారు. నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే దురంహకారానికి చరమగీతం పాడాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. మండల బీజేపీ అధ్యక్షుడు లోహిత్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, వెంకట్‌నారాయణ తదితరులు పాల్గొన్నారు.

సమన్వయంతోనే అభివృద్ధి

అమ్రాబాద్: ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేస్తేనే అభివృద్ధి సాధ్యమని ఎంపీపీ శ్రీనివాసులు అన్నారు. మంగళవారం ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ముందుగా అధికారులు తమ తమ శాఖల పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతి గురించి రివ్యూ చేశారు. గ్రామాల్లో నెలకొన్న పారిశుధ్యం, విద్య, వైద్యం, విద్యుత్ సమస్యలను ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు సభ దృష్టికి తీసుకెళ్లారు. వైస్ ఎంపీపీ ఆగెపల్లి ప్రణీత, ఎంపీడీఓ రామ్మోహన్, తహసీల్దార్ శ్రీకాంత్, ఎంపీఈఓ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

సామూహిక వన భోజనాలు

లింగాల: మండల కేంద్రంలో మంగళవారం సామూహిక వన భోజనాలను నిర్వహించారు. బోనాల పండుగు నిర్వహించిన మరుసటి రోజు వనప్రయాసం పేరుతో సామూహిక వన భోజనాలు ఏర్పాటు చేయడం ఆనవాయితీ అని గ్రామస్తులు పేర్కొన్నారు.

కోడేరులోనే రేకులపల్లిని కొనసాగించాలి

కోడేరు: మండలంలోని రేకులపల్లి గ్రామపంచాయతీని వనపర్తి జిల్లాలో నూతనంగా ఏర్పాటు అవుతున్న ఏదుల మండలంలో రేకులపల్లి గ్రామపంచాయతీని కలపొద్దని సర్పంచ్ లాల్‌సింగ్ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్‌కు, నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ ఉదయ్‌కుమార్‌లకు వినతి పత్రం అందజేశారు.

హామీల అమలులో బీఆర్ఎస్ విఫలం

కల్వకుర్తి: హామీల అమలులో బీఆర్ఎస్ విఫలం అయ్యిందని టీడీపీ నియోజకవర్గ కోఆర్డినేటర్ యాదిలాల్ అన్నారు. మంగళవారం అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఆర్డీఓ శ్రీనుకు అందజేశారు. ధరణి పోర్టల్‌లో తలెత్తిన సమస్యలు పరిష్కరించాలని కోరారు.